గ్రామ సింహాలతో ప్రజల బెంబేలు

- నీలగిరిలో ఎక్కడ చూసినా వీధి కుక్కల గుంపులే
- వెంటపడి కరుస్తున్న వైనం
- గాయాలపాలవుతున్న వాహనదారులు



కాలనీలో గుంపులుగా తిరుగుతున్న శునకాలు

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణంలో శునకాలు ప్రజలను, వాహనదారులను బెంబేలెత్తిస్తున్నాయి. ఐదారేళ్లుగా గ్రామ సింహాల నివారణకు చర్యలు లేకపోవడంతో పట్టణంలో ఏ కాలనీల్లో చూసినా గుంపులుగా దర్శనమిస్తున్నాయి. పిల్లలు బయటికి వెళ్లినా, పెద్దవారు ఒక్కరు వెళ్తున్నా శునకాలు వెంటపడి కరుస్తున్నాయి. ముఖ్యంగా కొన్ని కాలనీల్లో శునకాల బెడద తీవ్రంగా ఉండడంతో పాలకవర్గ సభ్యులు ప్రజలకు సమాధానం చెప్పలేక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. శునకాలను చంపొద్దని న్యాయస్థానాలు తీర్పు ఇవ్వడంతో శునకాల నివారణపై సంబంధిత అధికారులు అంతగా దృష్టి సారించడం లేదు. గతంతో కొన్నిచోట్ల అధికారులు సస్పెన్షన్‌కు గురికావడంతో శునకాల నివారణకు ముందుకు రావడంలేదు. శునకాల నివారణపై ప్రభుత్వం నుంచి సరైన మార్గదర్శకాలు లేకపోవడంతో నివారణపై స్పష్టత కొరవడింది. దీంతో ఐదారేళ్లుగా శునకాల సంఖ్య పట్టణంలో గణనీయంగా పెరిగిపోయింది. మున్సిపాలిటీ పరిధిలోని 48 వార్డుల్లో ఎక్కడ చూసినా శునకాలు గుంపులుగా తిరుగుతుండడంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలో దాదాపు ఆరు వేలకు పైగా శునకాలు ఉన్నట్లు తెలుస్తోంది.

వెంటపడుతున్న శునకాలు

ఒంటరిగా వెళ్తున్న, రాత్రి సమయాల్లో ద్విచక్ర వాహనాలపై వెళ్తున్న వారి వెంటపడుతూ పరుగెత్తిస్తున్నాయి. శునకాల భయానికి కొందరు వాహనదారులు కింద పడిపోయి గాయాలపాలవుతున్నారు. కాలనీల్లో ఇంట్లో నుంచి బయటికి వెళ్తే చిన్న పిల్లలను కూడా కరుస్తున్నాయి. గతంలో మాన్యంచల్క, పాతబస్తీ, బొట్టుగూడ, లాయిస్‌నగర్, శాంతినగర్, గొల్లగూడ తదితర ప్రాంతాల్లో పిల్లలను శునకాలు గాయపర్చాయి. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా శునకాలు అందరినీ బెంబేలెత్తిస్తుండడంతో పట్టణ ప్రజలు ఏమీ చేయలేక పాట్లు పడాల్సి వస్తోంది.

సంతాన రహిత ఆపరేషన్లు ...

నీలగిరి మున్సిపాలిటీలో శునకాల నివారణకు సంతాన రహిత ఆపరేషన్లు చేయిస్తున్నారు. పట్టణంలోని వివిధ కాలనీల్లో తిరుగుతున్న శునకాలను సంబంధిత సిబ్బంది పట్టుకుపోయి సంతాన రహిత ఆపరేషన్లు చేసిన తరువాత మళ్లీ కాలనీల్లోనే వదిలేస్తున్నారు. ఇలా చేయడం వల్ల శునకాల సంతానం నిలిచిపోతుందని చెబుతున్నా, ఇతర ప్రాంతాల నుంచి శునకాలు కొత్తగా పట్టణంలోకి వస్తున్నాయి. కేవలం పట్టణంలోనే మాత్రమే సంతాన రహిత ఆపరేషన్లు చేస్తున్నారు. నీలగిరి పట్టణ పరిసర ప్రాంతాల్లో ఎక్కడ కూడా ఆపరేషన్లు చేసే యంత్రాంగం, పరికరాలు అందుబాటులో లేవు. అదికూడా పట్టణంలో శునకాల సంఖ్య ఎక్కువ పెరగడానికి కారణమని అధికారులు చెబుతున్నారు. గ్రామ పంచాయతీల్లో కూడా సంతాన రహిత ఆపరేషన్లు చేయిస్తే శునకాల సంతానం తగ్గే అవకాశం ఉంటుంది.

సంతాన రహిత ఆపరేషన్లు చేయిస్తున్నాం



కాలనీల్లో తిరుగుతున్న శునకాలను పట్టుకుపోయి సంతాన రహిత ఆపరేషన్లు చేయిస్తున్నాం. ఆపరేషన్లు చేయించిన శునకాల చెవుకు గుర్తులు పెట్టి వదిలేస్తారు. సంతాన రహిత ఆపరేషన్లతో శునకాల సంతాన ఉత్పత్తి తగ్గనుంది.

– కేవీ. రమణాచారి, మున్సిపల్ కమిషనర్

బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి



మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ ప్రదీప్‌రావు

నల్లగొండ టూటౌన్ : కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ ఆర్.ప్రదీప్‌రావు అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జులు, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ నియోజకవర్గంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలుచేయకుండా మోసం చేసిన విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. పార్టీని అధికారంలోకి తెచ్చేందుకు కార్యకర్తలు, నాయకులందరు కష్టపడాలని, అధికారమే ధ్యేయంగా ముందుకుసాగాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్‌గౌడ్, కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదన్‌రెడ్డి, ఓరుగంటి రాములు, వీరెల్లి చంద్రశేఖర్, బండారు ప్రసాద్, షేక్ బాబా, దాయం భూపాల్‌రెడ్డి, పాలకూరి రవిగౌడ్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న సీఎం

నల్లగొండ రూరల్ : మాయమాటలతో సీఎం కేసీఆర్ ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రభారి వీరెల్లి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం నల్లగొండ మండలంలోని కంచనపల్లి గ్రామంలో నిర్వహించిన కార్నర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకుంటే రూ.5లక్షలు ఇస్తామని ప్రకటించి నేడు రూ.3లక్షలు ఇస్తాం అంటున్నారని, ధరలు పెరుగుతున్నాయా లేక తగ్గుతున్నాయా అని ప్రశ్నించారు. నేటికీ రైతులకు రుణమాఫీ చేయలేదన్నారు. ఉచిత ఎరువులు ఇస్తామని అమలు చేయలేదన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అవినీతి లేని పాలన అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రుక్మాగౌడ్, వెంకన్న, శ్రీను, శివ పాల్గొన్నారు.

శక్తివంచన లేకుండా పనిచేయాలి

చిట్యాల : గ్రామ స్థాయిలో బీజేపీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని బీజేపీ సీనియర్ నాయకుడు చింతా సాంబమూర్తి కోరారు. చిట్యాలలోని పదో వార్డు, మండలంలోని వనిపాకల గ్రామంలోని మంగళవారం రాత్రి జరిగిన బీజేపీ కార్నర్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందన్నారు. ఆయా సమావేశాల్లో బీజేపీ నకిరేకల్ నియోజకవర్గ కన్వీనర్ మైల నర్సింహ, శేపూరి రవీందర్, చికిలంమెట్ల అశోక్, మాస శ్రీనివాస్, కన్నెబోయిన మహాలింగం, పల్లపు బుద్ధుడు, మండల, పట్టణ అధ్యక్షులు పొట్లపల్లి నర్సింహ, కూరెళ్ల శ్రీను, బీజేవైఎం జిల్లా నాయకుడు గుండాల నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సత్యం

మునుగోడు : కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి గుర్రం సత్యం కోరారు. మండలంలోని రావిగూడెం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ జమీర్, డాక్టర్ తిరుమల్, పంచాయతీ కార్యదర్శి స్వామి, కంటి వెలుగు సిబ్బంది ధనమ్మ, రమాదేవి, లక్ష్మి పాల్గొన్నారు.

'అగ్నికణాలు' పుస్తకం ఆవిష్కరణ



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మేక రాంరెడ్డి

చండూరు(గట్టుప్పల) : భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాటం చేసి అమరులైనవారి జీవిత చరిత్రను సంక్షిప్తంగా అగ్నికణాలు పేరుతో కోమటిరెడ్డి అనంతరెడ్డి పుస్తకం రాయడం అభినందనీయమని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు మేక రాంరెడ్డి అన్నారు. అనంతరెడ్డి రాసిన అగ్నికణాలు పుస్తకాన్ని మంగళవారం గట్టుప్పల మండల కేంద్రంలో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కుండె సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శీలం స్వామి, పుస్తక రచయిత కోమటిరెడ్డి అనంతరెడ్డి, అరుణోదయ నాయకుడు పంగ రవి, యువజన నాయకుడు తుపాకుల ముత్యాలు, మునుగోడు డివిజన్ నాయకుడు వనం యాదయ్య, పీవైఎల్ రాష్ట్ర నాయకుడు వల్లూరు మల్లేష్, చేనేత నాయకులు గడ్డం నరసింహ, దాసు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



బహుమతి అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరేశం

కట్టంగూర్ : క్రీడలతో క్రీడాకారుల మధ్య స్నేహభావం పెంపొందుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని కట్టంగూర్ హైస్కూల్ స్టంటర్స్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ పోటీల్లో గెలుపొందిన టీం సభ్యులకు మంగళవారం ఆయన కట్టంగూర్‌లో బహుమతులు అందజేసి మాట్లాడారు. అనంతరం కల్మెర గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈదమ్మ గుడి వద్ద ప్రత్యేక పూజలు చేసి ఆలయ అభివృద్ధికి రూ.10వేలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ–2 మాద యాదగిరి, సర్పంచ్‌లు చెనగోని సతీష్, ఐతగోని నారాయణగౌడ్, గడుసు సుధీర్‌రెడ్డి, కొండ లింగస్వామి, ఐతగోని నర్సింహ, మిట్టపల్లి శివ, వెంకట్‌రెడ్డి, అంజన్ కుమార్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి

నార్కట్‌పల్లి : మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామ పంచాయతీ పరిధి ఆవులోనిబావి గ్రామంలో విద్యుత్ తీగ తగిలి పాడి గేదె మృతి చెందింది. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. బాధితుడు నాగరాజు, గ్రామ సర్పంచ్ దాసరి రాజు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ఆవుల నాగరాజుకు చెందిన గేదెను వ్యవసాయ పొలం సమీపంలో మేత కోసం వదిలి పెట్టారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలకు తగిలి పాడి గేదె మృతి చెందినట్లు వారు తెలిపారు.

ఇళ్ల స్థలాలు ఉన్నవారికి ఆర్థికసాయం పెంచాలి

చిట్యాల : గుండ్రాంపల్లి చిట్యాల గ్రామాల్లో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్లను పేదలకు పంపిణీ చేయడంతోపాటు ఇంటి స్థలాలు ఉన్న వారికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో మంగళవారం జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇళ్ల పంపిణీలో రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారిని లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు అవిశెట్టి శంకరయ్య, మండల కార్యదర్శి అర్రూరి శ్రీనివాసులు, నాయకులు నారబోయిన శ్రీనివాసులు, ఐతరాజు నర్సింహ, రుద్రారపు పెద్దులు, నెల్లికంటి నర్సింహ, కల్లూరి కుమారస్వామి, లడే రాములు, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిట్ట నగేష్

ముగిసిన ఉమామహేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న భక్తులు



వేడుకలకు హాజరైన భక్తులు

శాలిగౌరారం : మండలంలోని భైరవునిబండ గ్రామంలో ప్రసిద్ధిగాంచిన గంగాభవానిసమేత శ్రీ ఉమామహేశ్వర ఆలయం బ్రహ్మోత్సవాలు ఈ నెల 17న ప్రారంభం కాగా మంగళవారం ముగిశాయి. ముగింపు రోజు ఆలయం చుట్టూ ఎడ్లబండ్లను, వాహనాలను తిప్పేందుకు యజమానులు పోటీపడ్డారు. బ్రహ్మోత్సవాలు చివరిరోజు కావడంతో భక్తులు వేలసంఖ్యలో ఉమామహేశ్వరుడిని దర్శించుకునేందుకు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న పవిత్రంగా భావించే బావి నుంచి నీటిని ఇళ్లకు తీసుకెళ్లేందుకు భక్తులు పోటీపడ్డారు.

ఎడ్లబండ్ల ప్రదక్షిణలో ఘర్షణ

ఆలయ బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన మంగళవారం జరిగిన ఎడ్లబండ్ల ప్రదక్షిణలో భైరవునిబండ, రామాంజాపురం గ్రామాల భక్తుల మధ్య తీవ్ర వాగ్వాదాలు చేసుకోవడంతో ఘర్షణకు దారితీసింది. ఇరు గ్రామాలకు చెందిన వ్యక్తులు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో ఇరుగ్రామాలకు చెందిన కొందరికి గాయాలయ్యాయి. దీంతో ఉత్సవ నిర్వాహకులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి ఘర్షణను నియంత్రించారు.

పెన్షన్ ఇప్పించి ఆదుకోండి సారూ..

చండూరు : నా అనేవారు లేక, పని చేసుకోలేక, కనీసం పెన్షన్ రాక ఆ వృద్ధురాలు నానాయాతన పడుతూ జీవనం కొనసాగిస్తోంది. చండూరు మున్సిపల్ కేంద్రానికి చెందిన కల్లెట్ల రాములమ్మకు సుమారుగా 70 ఏళ్లు ఉంటాయి. పెళ్లిపై విరక్తితో పెళ్లికి దూరంగా ఉంది. కనిపెంచిన తల్లి తండ్రులు మృతి చెందారు. ఆ తర్వాత రాములమ్మకు ఎడమ చేయి, కుడి కాలు పనిచేయకపోవడంతో బతుకు భారంగా మారింది. స్థానిక శివాలయం పక్కన ఓ చిన్న గుడిసెను ఆ గ్రామ ప్రజలు ఏర్పాటు చేసి రోజు ఓ పూట తిండి పెట్టి బతికించుకుంటున్నారు. ఆమె ఒకపూట మాత్రమే భోజనం చేస్తుంది. రాత్రి సమయంలో అన్నం తినడం మానేస్తుంది. ఆమెకు ఆధార్ కార్డు ఇప్పించి పెన్షన్ అందిస్తే కొంతకాలం ఆరోగ్యంగా జీవిస్తుందని పట్టణ ప్రజలు చెబుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కల్పించుకుని రాములమ్మను ఆదుకోవాలని కోరుతున్నారు.



దీనస్థితిలో ఉన్న కల్లెట్ల రాములమ్మ

క్లుప్తంగా

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

శాలిగౌరారం : మండలంలోని మాధారంకలాన్ గ్రామపంచాయతీ పరిధి చింతలకాలనీలో శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులను రైతుబంధు జిల్లా సమితి సభ్యుడు జేరిపోతుల చంద్రమౌళి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జేరిపోతుల మంజుల, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు వంశీ, వెంకన్న, రాంరెడ్డి, కోటిలింగం, లింగయ్య, ముత్తయ్య, సైదులు, శంకర్, రమేశ్, అవిలయ్య, శంకరయ్య, వెంకన్న, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డి ఆర్థికసాయం



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ : పట్టణంలోని 44 వార్డులో నివాసం ఉండే గులాం రహ్మనీ ఇంట్లో ఇటీవల షార్ట్ సర్క్యూట్ జరిగి ఇల్లు, వస్తువులు దగ్ధమయ్యాయి. బాధిత కుటుంబ సభ్యులను మంగళవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పరామర్శించి రూ.75 వేల ఆర్థిక సహాయం అందించారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మహబూబ్ అలీ, ఇంతియాజ్ అలీ, ఖలీల్, ఫయాజ్, మౌలానా అక్బర్‌ఖాన్, మౌలానా, హాకీం, నజీమొద్దీన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్ : మండలంలోని చందనపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట్ల ఇద్దయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మరణించాడు. బాధిత కుటుంబాన్ని బీఆర్‌ఎస్ నల్లగొండ పట్టణ అధ్యక్షుడు, ఆర్‌కేఎస్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ మంగళవారం పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఇద్దయ్య పిల్లలను చదివించేందుకు తన ఫౌండేషన్ ద్వారా పూర్తి సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లింగస్వామి, విజయ్, జానకిరాములు, గణేశ్‌యాదవ్, రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కుంట ఆక్రమణపై ఆందోళన



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

నకిరేకల్ : మండలంలోని మర్రూర్ గ్రామంలో కుమ్మరి కుంట భూమిని కొందరు ఆక్రమించారని ఆరోపిస్తూ మంగళవారం కుంట వద్ద గ్రామస్తులు ఆందోళనకు దిగారు. 2015లో అప్పటి కలెక్టర్ సత్యనారాయణరెడ్డి కుమ్మరికుంటను దత్తత తీసుకుని మిషన్ కాకతీయలో అభివృద్ధి చేశారని గ్రామస్తులు తెలిపారు. కుంటను నేడు కొందరు ఆక్రమించి ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని, ఫెన్సింగ్ తొలగించి కుంట భూమి ఆక్రమణకు గురికాకుండా హద్దులు నిర్ణయించాలని అధికారులను కోరారు. అనంతరం తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బరిశెట్టి నగేష్, లక్ష్మయ్య, నర్సింగ్ యాదయ్య, కృష్ణ పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న బృందం సభ్యులు

నార్కట్‌పల్లి : మండలంలో బి.వెల్లంల, ఔరవాణి, నక్కలపల్లి గ్రామాల్లో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను మంగళవారం ప్రత్యేక బృందం పరిశీలించారు. బి.వెల్లంలలో 150 ఇళ్లకు 431 దరఖాస్తులు, నక్కలపల్లిలో 80 ఇళ్లకు 160, ఔరవాణిలో 80 ఇళ్లకు 285 దరఖాస్తులు వచ్చినట్లు బృందం సభ్యులు తెలిపారు. 8 మంది సభ్యులతో పరిశీలన బృందం గ్రామాల్లో దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. నక్కలపల్లి గ్రామంలో ఫిర్యాదులు వచ్చినందున ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు బృందం సభ్యులు తెలిపారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో సోమవారం రాత్రి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా శివరాత్రి సందర్భంగా నిర్వహించే ఆలయ ఉత్సవాల్లో భాగంగా దేవతల కల్యాణం నిర్వహిస్తారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరెల కాపరుల సంఘం చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్, సర్పంచ్ జాల వెంకన్న యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చిట్యాల : ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాలలో మంగళవారం జరిగిన థాన్ ఫౌండేషన్, కలంజీయ మహిళా సమాఖ్య, వయలగ రైతు సమాఖ్య మహాసభలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం బ్యాంకుల ద్వారా మంజూరైన రుణాల చెక్కులను మహిళలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ చొల్లేటి ప్రభాకర్, నాబార్డు డీడీఎం వినయ్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌కుమార్‌రెడ్డి, థాన్ ఫౌండేషన్ ప్రోగ్రాం లీడర్ శివానందం, రీజినల్ కో ఆర్డినేటర్ ఈశ్వర్, బ్యాంకు మేనేజర్ తరుణ్‌కుమార్, లక్ష్మణ్‌రావు, ఫౌండేషన్ సభ్యులు బి.బాబు, ఏ.గోపాల్, ఆర్.రేణుక పాల్గొన్నారు.

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు



దరఖాస్తులు స్వీకరిస్తున్న చైర్మన్ మందడి సైదిరెడ్డి

నల్లగొండ టూటౌన్ : అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఆర్జాలబావిలో డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం స్థానికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇళ్లు లేని నిరుపేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పట్టణానికి చెందిన ఇల్లు లేని వారందరు ఈ నెల 26 లోగా దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఊట్కూరు వెంకట్‌రెడ్డి, నాయకులు దోనాల నాగార్జునరెడ్డి, నిమ్మల సుధాకర్‌రెడ్డి, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

12 కేంద్రాల్లో దరఖాస్తుల స్వీకరణ

డబుల్ బెడ్‌రూం ఇళ్ల కోసం నల్లగొండ పట్టణంలో 12 కేంద్రాలు ఏర్పాటుచేసి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ కేవీ.రమణాచారి తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పట్టణంలో ప్రతి 4 వార్డులకు ఒక కేంద్రం ఏర్పాటు చేసి మున్సిపల్, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అర్హులైనవారు ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోగా ఆయా కేంద్రాల్లో దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ సెక్రటరీలు విచారణ చేపడతారని తెలిపారు. దరఖాస్తుదారులు రశీదు తప్పనిసరిగా పొందాలని కోరారు.

కొంపల్లి గ్రామంలో జోరుగా జూదం..

మునుగోడు : మండలంలోని కొంపల్లి గ్రామంలో ప్రతిఏటా నిర్వహించే శ్రీ రామలింగేశ్వర ఆలయ ఉత్సవాల్లో కాయ్ రాజా.. కాయ్ ఆట జోరుగా కొనసాగుతోంది. పోలీసులు గత ఏడాది కాయ్ రాజా ఆట నిర్వాహకులతోపాటు పలువురు జూదరులను పట్టుకొని కేసు నమోదు చేశారు. ఈ ఏడాది ఆ ఆటకు ఎలాంటి అవకాశం ఇవ్వొద్దని ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. అయినా ఆగడం లేదు. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారి కల్యాణం సందర్భంగా ఆలయం వెనుక భాగంలో కాయ్ రాజా కాయ్ ఆట మొదలు పెట్టారు. విషయం తెలిసిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకునే ప్రయత్నం చేయగా అక్కడి నుంచి పారిపోయి పక్కనే ఉన్న కమ్మగూడెంలో ఆట తిరిగి మొదలుపెట్టారు. పవిత్రమైన ఆలయం వద్ద భజనలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉండగా, కొందరు జూదరులు కాయ్ రాజా కాయ్ ఆటను కొనసాగిస్తూ తమ గ్రామ పరువును బజారున వేస్తున్నారని పలువురు వాపోతున్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత



చండూరు : స్టడీ మెటీరియల్ అందజేస్తున్న కస్తూరి ఫౌండేషన్ సభ్యులు



చిట్యాల : పరీక్ష ప్యాడ్లు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

చండూరు : చామలపల్లి, బంగారిగడ్డ, గట్టుప్పల్, చండూర్‌లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కస్తూరిబా బాలికల విద్యాలయంలో చదివే పదో తరగతి విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి శ్రీ చరణ్ అందించిన స్టడీ మెటీరియల్‌ను మంగళవారం విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు మహేష్, కంచర్ల రామకృష్ణ, పిన్నింటి నరేందర్‌రెడ్డి వీరమళ్ల కార్తీక్‌గౌడ్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్లు అందజేత

చిట్యాల : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో చదివిన 2015–16 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం గోగికార్ మాధవి, ఎస్‌ఎంసీ చైర్మన్ పోలెపల్లి సత్యనారాయణ, పూర్వ విద్యార్థులు జోగు శ్రీకాంత్, రుద్రవరం వంశీ, పాల నవీన్, తొర్రునూరి సాయి, దండు చంద్రశేఖర్, ఎస్‌ఎంసీ సభ్యురాలు మేడి రాణి పాల్గొన్నారు.



కట్టంగూర్ : పరీక్ష సామగ్రి అందజేస్తున్న హెచ్‌ఎం

పరీక్ష సామగ్రి పంపిణీ

కట్టంగూర్ : హైదరాబాదు డీజీపీ కార్యాలయంలో డీఎస్పీగా పనిచేస్తున్న సీ.వంశీమోహన్‌రెడ్డి సహకారంతో మంగళవారం మండలంలోని బొల్లేపల్లి ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్కేల్, స్నాక్స్‌లను ఆ పాఠశాల హెచ్‌ఎం ఎస్ వెంకటేశం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోగుల వెంకన్న, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధం కావాలి



అవగాహన కల్పిస్తున్న అమరేందర్‌రెడ్డి

శాలిగౌరారం : విద్యార్థులు పరీక్షలంటే భయాందోళన చెందకుండా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ గోలి అమరేందర్‌రెడ్డి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి గురికావొద్దన్నారు. పట్టుదలతో విద్యనభ్యసిస్తే విజయం సాధించడం సులభమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు. ప్రధానోపాధ్యాయులు రాగిణి, ఉమాదేవి, నాగరాణి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి దునుక వెంకన్న, ప్రతినిధులు మారం వేణుగోపాల్‌రెడ్డి, రామలింగయ్యశర్మ, రామ్మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



మాట్లాడుతున్న అవధాని వెంకటేశ్వర్లు

రామగిరి(నల్లగొండ) : నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాలలో మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు శాఖ ఆధ్వర్యంలో శతావధాని వెంకటేశ్వర్లు అవధానం విశిష్టత అనే అంశంపై ఉపన్యసించారు. విద్యార్థులు విషయం పట్ల సమగ్ర అవగాహన కలిగి ఉండడమే కాకుండా భాషపై పట్టు సాధించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఘనశ్యామ్ మాట్లాడుతూ మాతృ భాష కన్నతల్లి వంటిదన్నారు. మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ సీతారామ్‌రాథోడ్, డాక్టర్ ఎస్.దీపిక, డాక్టర్ లవీందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, డాక్టర్ ఏ.దుర్గాప్రసాద్, జి.గోవర్ధనగిరి, ఎం.లింగస్వామి, బి.రమ్య తదితరులు పాల్గొన్నారు.

పశు వైద్యశిబిరం

నార్కట్‌పల్లి : పశు వైద్యశిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆవులు, గేదెలు వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలని పశు వైద్యాధికారులు డాక్టర్ జ్యోత్స్న, రవినాయక్ అన్నారు. మంగళవారం మండలంలోని అక్కెనపల్లి గ్రామంలో పశు వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం రైతులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శిరబోయిన కుమారస్వామి, సిబ్బంది భవాని, సుజాత, అనిత, నరేష్, వెంకన్న, రమేష్, అశ్విని ఉన్నారు.